# చిట్టిగారెలు

పుణుకుల్లో పెసర పునుకుగుల్లా. గారెల్లో చిట్టి గారెలు పులుల్లో చిరుత పులుల్లాంటివి నాస్తికుడై, నక్సలైటైనా, కారల్‌మార్క్స అయినా ఎర్నెస్ట్ హెమ్మింగ్‌వే అయినా, జాక్వెలిన్ ఒనాసిస్సయినా ఓపలేక చిట్టి గారెలు తినాలనుకుంటే ఆజంనేయులు స్వామికి మొక్కుకోవాల్సిందే! మన గాడ్స్ చాలా భోజన ప్రియులు, తిండి విషయంలో మన యిష్టాలే వారి యిష్టాలు తేడాలుండవు, మనం పంపు దగ్గర జలకాలాడితే వారు పంచామృతలు స్నానం చేస్తారు. నైవేద్యాలు మహా నైవేద్యాలు వున్న ప్పటికీ భక్తుల పూజాధికాలు పూర్తయ్యే సరికి దేవుడు గారికి శోషరావచ్చు అందుకని బెల్లం ముక్క నుంచి అరటి పండు వరకు భక్తులు అవసర నైవేద్యం కొపిస్తూ వుంటారు.

కొబ్బరి కాయలు కొడితే కొందరు దేవుళ్ళు సంతోషిస్తారు. కొందరు సంతోషించరు. దేవుడికి నైవేద్యం పెట్టాక అది ప్రసాదం అవు తుంది. కొందరు భక్తులు వుపోషాలుంటారు. కొందరు ప్రసాదాలు ఆర గిస్తారు. భక్తి, ముక్తి అన్నారు కాని, ఈ రెండూ భోజనంలో వున్నట్లు నాకనిపిస్తూ వుంటుంది. దేవుడనేవాడుంటే వాడు వుల్లి పెసరట్లకోసం

మిరపకాయ బజ్జీల కోసం భక్తుల్ని యాచించడు కదా! అంచాత ఇంగర్సాల్ చెప్పినట్లు మన అజ్ఞానమే దేవుడిగా అవతరించినది మనం ఒప్పుకు తీరాలి. చిరుతిళ్ళ కోసం భక్తుల్ని అల్లరి పెట్టే దవుళ్ళు కొంత మందికి ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారేమో ననే అనుమానం కలుగుతూవుంటుంది. ఇప్పుడు ఫరాగ్జాంపుల్, ఏడుకొండలవాడున్నాడనుకోండి. అతనికి కొబ్బరి కాయ కొడతానంటే వప్పుకోడు అతనికి వడలిష్టం. లడ్డూ, పులిహోర, చక్రపొంగలి వగైరాలన్నీ యిష్టంమేననుకోండి. అవినేతితో చెయ్యాలి, మామూలు బెల్లం ముక్క నైవేద్యం పెట్టరాదు. పటిక బెల్లం పెట్టాలి. కొబ్బరికాయ కొడితే తల నొప్పి వస్తుందట ఆయనకి పట్టీవేసుకు పడు



కుంటాడుట. దేవుళ్ళని మనం చాలా హ్యూమనైజ్ చేశాం. దేవుడు నగలు పెట్టుకుంటాడు. గోవుల్ని కాస్తాడు. అమ్ములు బాణాలు ధరిస్తాడు, వేణు గానం వినిపిస్తాడు, భక్తురాండ్రతో క్రీడలు జరుపుతాడు. రాత్రిళ్ళ యమునా తీరమునందున సొగసు కత్తెలతో నికుంజములలో దూరి కేళీ వినోదాలు జరుపుతాడు ఈ రోజుల్లో యిలాటి పనులు చేసే వారినెవరి నైనా జనం పట్టి కున అసహ్యించుకుంటారు. మన దేవుళ్ళ కంటే మనకు మంచి మోరల్ సెన్స్ వున్నట్లు కనిపిస్తుంది. అనసూయ అత్రి

మహాముని భార్య కదా ఆవిడ పాతివ్రత్యాన్ని పరీక్షించాలని, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు వెళ్ళి నువ్వు వివస్త్రవై మాకు అన్నాలు పెట్టమని అడగడం ఏమిటి? అన్నం తినేవారేవరైనా ఎవరింటికైనా వెళ్ళి ఆఇల్లాలిని యిలా అడుగుతారా? చూడగా చూడగా దేవుళ్ళని యిలా లూజ్ మోరల్స్‌గా కనిపిస్తున్నాయి. స్త్రీ కృష్ణుడు స్త్రీ నాధుడే అని అంతా ఒప్పుగుంటూరు. ఈ ఇరవయ్యో శతాబ్దంలో కూడా ప్రతి మాణిక్యాంబా, ప్రతి వీర వెంకటరత్న సూర్యకుమారి తనే గోపిక ననుకుని డాబామీద కృష్ణుడు ఎప్పుడు విజిల్ వేస్తూంటాడా అని చూస్తూవుంటుంది. మధుర భక్తి సంప్రదాయమని కోస్తారు. మన వాళ్ళు అదంతా విడో విత్‌గిల్ట్ లెటర్స్ అన్నట్లు బూతు పురాణమే సంస్కృతంలో వ్రాసి తెలుగు చేసి పారేశారు. ఇత్తడి చెంబుకి తగరం పూత పెట్టినట్లు రోమాన్స్‌లకి భక్తి మలామా చేశారు.

కమింగ్ టు ది పాయింట్—చిట్టిగారెలొండమన్నారు. వాళ్ళ ఫ్రండ్‌కి మ్యారేజయిందట-అది లవ్‌మ్యారేజట. ఆ అమ్మాయితో పెళ్ళి అయితే అంజనేయులు స్వామికి 108 చిట్టి గారెలతో దండ వేస్తానని ఆ ఫ్రండు మొక్కుకున్నాడట. ఆ అమ్మాయి కాపరానికి కొచ్చింది— కాని చిట్టిగారె లొండటం రాదు. మావాళ్ళొచ్చి నూట ఎనిమిది చిట్టి గారెలొండి దండ గుచ్చి రడీగా వుంచమన్నారు. పిండి పిసకటానికయినా ఆ అమ్మాయికిరాదా అని బిక్క మొగం వేసుకుని అడిగాను· చెప్పింది చెయ్యమంటుంటే, పెళ్ళి కూతురెలాగా వస్తుందే పాపం అని సర్ది చెప్పబోయారు.

ఆ అమ్మాయొచ్చింది. పిన్నిగారూ అంటూ నేను పిన్నిగార్నా యింకానయం బామ్మగారు అందికాదు. టాక్సీలో వెళ్ళి కర్నాట్ ప్లేసులో ఆంజనేయస్వామికి చిట్టి గారెల దండ వేసి వచ్చాం [దండ మాతో తెచ్చు కున్నాననుకోండి] కొత్త దంపతులకు మా ఇంట్లో టీ టిఫిన్— ఆ

అమ్మాయి....చాలా కలుపుగోలు పిల్ల ....పిండి పిస్కక పోయినా మనం ఒహాకప్పుడు కొంత మందిని క్షమించేసెయ్యాలి. ఆ రోజు మేం రాత్రల్లా బిట్టిగారెలు తింటూ ఆడవాళ్ళు ఆడ హస్కు మగవాళ్ళు మగహస్కు వెసుకుంటూ నిద్దరోకుండా కబుర్లతో కాలక్షేపం చేశాం. అందుకే బిట్టిగారెలు తినాలంటే లెనిన్ మనవరాలి మొగుడైనా ఢిల్లీలో కన్నాటు ప్లేసులో ఆంజనేయులు స్వామికి మొక్కుకోవలసిందే—